RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 321 పేజీలు - 08 ఆదివారం 12 అక్టోబర్ 2025

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్

**- సిఎం రేవంత్‌కు చిన్నారెడ్డి లేఖ**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబరు11:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రైవేటు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వడం లేదు. సుమారు 20శాతం వరకు వేతనాల్లో కోత విధించడంతో పాటు.. జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణలో కూడా అదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో చిన్నారెడ్డి వివరించారు. దంఈఓత నిరుద్యోగులకు ఊరట దక్కుతుందని అన్నారు. అలాగే అవసరమున్నచోట ప్రభుత్వమే రిక్రూట్ చేసుకోవచ్చన్నారు.




## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

**- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి**

**- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన**

**తొలి అక్షరం/వాషింగ్టన్, అక్టోబర్ 11:** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక



- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై మిగతా2లో...

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్



- 42శాతం బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్11:** బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక మిగతా2లో...

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

**- కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు**



**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 11:** ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం మిగతా2లో...



## వాట్సాప్ లేకుంటే ఏమి...?

**- 'అరట్టై' ఉపయోగించండి**

**- పిటిషనర్‌కు సుప్రీం సలహా**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ "అరట్టై' పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన మిగతా2లో...

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిగతా2లో...

## జూబ్లీహిల్స్ కోసం బిఆర్ఎస్ వార్ రూమ్



**పార్టీ నేతలతో కెటిఆర్ టెలి కాన్ఫరెన్స్**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం ఉప ఎన్నిక ఇంఛార్జ్‌లతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఇంచార్జ్‌లకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. మరోవైపు బై ఎలక్షన్ కోసం వార్ రూం ఏర్పాటు చేస్తోంది బీఆర్ఎస్. వార్ నుంచే ఉప ఎన్నిక కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఉప ఎన్నిక ప్రచారం, సభలు, ర్యాలీలకు బీఆర్ఎస్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రులు కేటీఆర్, మిగతా2లో...

## పదేళ్లలో కాలేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది

- అయినా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్దాల ప్రచారమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్



2లో

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ
- వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి
- మండిపడ్డ కొండా సురేఖ దంపతులు



2లో



2లో

## ఐపీఎస్ అధికారి సూసైడ్ కేసు..

**- రోహ్‌తక్ ఎస్పీపై బదిలీ వేటు**

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

## జూబ్లీహిల్స్ కోసం బిఆర్ఎస్ వార్ రూమ్

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ రావు ర్యాలీలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ముందుకు వెళ్తోంది. కాగా.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది.జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ పార్టీ జెండా ఎగువేయాలనే లక్ష్యంతో ఉంది బీఆర్ఎస్. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును ప్రకటించింది ఆ పార్టీ. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద సవాల్ అనే చెప్పుకోవాలి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది.నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈనెల (అక్టోబర్) 13న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. అక్టోబర్ 21 నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. అలాగే ఈనెల 22న నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

## పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది

**తొలి అక్షరం/హనుమకొండ,అక్టోబర్11:** తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద త్తటెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

## 14న బిసి కులాల బంద్: కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్11:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

**తొలి అక్షరం/వరంగల్,అక్టోబర్11:** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

- హైదరాబాద్

### వాతావరణ కేంద్రం వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మ హబూబాబాద్, వరం గల్, హను మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

(మొదటి పేజీ తరువాయి)

శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్మాణాత్మక మద్దతు ఇస్తున్న ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నా' అని అన్నారు.

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## వాట్సాప్ లేకుంటే ఏమి...?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

## ఐపీఎస్ అధికారి సూసైడ్ కేసు..

- రోహ్‌తక్ ఎస్పీపై బదిలీ వేటు

**తొలి అక్షరం/చండీగఢ్, అక్టోబర్ 11:-** హర్యానా అదనపు డీజీపీ వై పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాని ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఆయన స్థానంలో సురీందర్ సింగ్ భోరియాను నియమించింది. పూరన్ కుమార్ ఆత్మహత్యపై విమర్శలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ కేసు విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు చండీగఢ్ పోలీస్ చీఫ్ సాగర్ ప్రీత్ హుడా ఇప్పటికే ప్రకటించారు. తన భర్త ఆత్మహత్యకు రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ సింగ్ కపూర్, రోహతక్ ఎస్‌పీ నరేంద్ర బిజార్నియాలే కారణమని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఏఎస్ అధికారి అన్మీత్ కుమార్ ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం స్పందించాల్సి వచ్చింది. దీంతో వారిపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

## హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా ముందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.

# ఆత్మవిశ్వాసంతో మెరిసిన నారాయణ విద్యార్థులు

● మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ఘనత



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 11:** మహబూబ్‌నగర్ జోనల్ స్థాయిలో నారాయణ పాఠశాలలో శనివారం నాడు నిర్వహించిన మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.వనపర్తి,షాద్‌నగర్ కేంద్రాల విద్యార్థులు ఈ పోటీలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఫరూక్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి టి. మనోహర్ హాజరై, విద్యార్థులను ప్రోత్సహించారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీఎం కె. గోపాల్ రెడ్డి, డీజీఎం డి. వెంకట రమణా రెడ్డి, ఏజీఎం ఆర్. వెంకట్ రెడ్డి, జ్యూరీ సభ్యులు శ్రీకాంత్, మచ్చేందర్, స్వాతి, గౌతమి తదితరులు గౌరవ అతిథులుగా విచ్చేశారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభమైంది. ఆరవ తరగతి విద్యార్థిని తన సాంస్కృతిక నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకర్షించింది.అనంతరం ఎంఇఓ మనోహర్ మాట్లాడుతూ...ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, భాషా నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, సమయపాలన వంటి కీలక గుణాలను పెంపొందిస్తాయి. ధైర్యంగా తమ ఆలోచనలను వ్యక్తపరచడం విజయానికి మొదటి మెట్టు అని అన్నారు.6, 7, 8, 9వ తరగతుల విద్యార్థుల మధ్య జరిగిన ఈ పోటీ ఉత్కంఠభరితంగా సాగింది.విద్యార్థులు తాము ఎంచుకున్న అంశాలపై స్ఫూర్తిదాయకంగా, అనర్గళంగా మాట్లాడి తమ ప్రతిభను చాటుకున్నారు.వనపర్తి, షాద్‌నగర్ విద్యార్థులు ప్రదర్శించిన వాగ్ధాటి, ఆలోచనా శైలి, సమాధానాల స్పష్టత జడ్జీలను ఆకట్టుకున్నాయి.విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమానికి సందడి తెచ్చారు. చివరగా, తరగతుల వారీగా విజేతలకు అతిథుల చేతుల మీదుగా మొదటి, రెండవ బహుమతులు అందజేయబడ్డాయి.నారాయణ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ...విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో నిలబడేలా తీర్చిదిద్దడానికి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని పేర్కొంది.ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని మరింత మెరుగుపరిచే ఒక అద్భుత వేదికగా నిలిచిందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమ విజయానికి ఆర్, డి. అనిల్ కుమార్, ఎచ్ ఆర్ సతీష్, కోఆర్డినేటర్ నితిన్ కుమార్ రెడ్డి, సాఫ్ట్ స్కిల్ టీమ్, ప్రిన్సిపల్ మాధవి, ఏఓ శ్రీధర్, అకాడమిక్ డీన్ అనురాధ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో శనివారం రోజున సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం శనివారం రోజు సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ ప్రతి బాలిక మహాలక్ష్మి అని బాలికల పట్ల చిన్నచూపుతనం ఉండకూడదని అందరు బాలికల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.అలాగే బాలికల పట్ల జరిగే అన్యాయాల పట్ల దోషులను కఠినంగా శిక్షించాలని వారిపై జరిగే అన్యాయాలపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి బాలిక ఆ ఇంటి ఆణిముత్యం కావున బాగా చదివించి మంచి అభివృద్ధి,పేరు ప్రఖ్యాతలు పొందాలని మనస్ఫూర్తిగా బాలికల పైన తన కున్న ఆప్యాయతను తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# నందా దీపం యశ్వంత్‌కు అభినందనలు తెలిపిన గ్రామస్తులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శనివారం రోజు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు కొలనుపాక ముద్దుబిడ్డ నందా దీపం వెంకటేష్ కుమారుడు నందా దీపం యశ్వంత్ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొని ఉన్నత న్యాయ స్థానంలో(సుప్రీం కోర్ట్ లో) జూనియర్ కోర్టు అసిస్టెంట్ ఉద్యోగం సంపాదించుకున్నందుకు గ్రామంలోని పలువురు నాయకులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం సిద్ధులు, మోత్కూరి ఐలయ్య,నందా దీపం భూమలింగం,చిలుకూరి రవీందర్ రెడ్డి,జన్నె బాలరాజు,ఆకుల శ్రీలత,నాగు శ్రీధర్ రావు,స్వామి, రఘుపతి రెడ్డి,రాములు,కొండల్, రుక్మిణి,చంద్రశేఖర్,వెంకటేష్, అచ్యుతరావు,మధుసూదన్ గుప్తా,ప్రభాకర్ రావు,శ్రీధర్,స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు,అభినందనలు తెలిపారు.

# సమాధానం చెప్పే దమ్ములేదా..?



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం రోజు పట్టణ బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ మాట్లాడుతూ మొన్న బీసీ రిజర్వేషన్ల మీద హైకోర్ట్ స్టే ఇస్తే బిజెపి మీద అనవసరంగా నిందలు వేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కౌంటర్ ఇవ్వడం జరిగింది.మీకు దమ్ముంటే దానికి వివరణ ఇవ్వండి.దీనికి గాను శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మరియు కార్యకర్తలు మాకు సమాధానం చెప్పే దమ్ము లేక కర్రె ప్రవీణ్ స్థాయి గురించి మాట్లాడుతున్నారు.మరి మీ ఎమ్మెల్యే గతంలో స్థాయి ఏంటో గుర్తు తెచ్చుకోవాలి.పుట్టగానే ఎమ్మెల్యే అయిండా?ఈ సందర్భంగా ప్రశ్నిస్తా ఉన్నాం అంటే ఎమ్మెల్యేని విమర్శించోద్దని రాజ్యాంగంలో రాసిపెట్టి ఉందా? సామాన్య పౌరుడికి ప్రశ్నించే హక్కు లేదా? కేవలం ఒక నియోజక వర్గానికి మీరు ఎమ్మెల్యే గతంలో మీరు ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించలేదా? అపుడు గుర్తు లేదా మీస్థాయి. మీకు దమ్ముంటే ముందు ఎన్నికలు పెట్టండి అవాకులు చివాకులు అనుడు కాదు ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నాం. మేమేం చేతులు కట్టుకుని కూర్చోలేదు మీకు దమ్ముంటే బీసీ బిల్లు స్టే సందర్భంగా పటాకులు పేల్చుటువంటి బిజెపి కార్యకర్తల ఫోటోలు వీడియోలు ఉంటే బయట పెట్టండి.ఇంకా పరువు పోగొట్టుకోకండి అన్న.మీ కార్యకర్తలకు ఏం మాట్లాడాలో సరిగా ట్రైనింగ్ ఇచ్చి పంపితే బాగుంటుందని మా యొక్క ఉద్దేశం.ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆవుల సత్యనారాయణ,పలుగుల సురేష్ సీనియర్ నాయకులు సుడుగు రాజిరెడ్డి, బుచ్చిబాబు,సుధగాని శివ,శ్రీశైలం,ఆకుల దేవేందర్, వంశీ, సాయి,విజయ్,అజయ్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీదే విజయం

● జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సమావేశం

● మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి నివాసం లో సమావేశం

● సోమాజిగూడ డివిజన్ ఇంచార్జిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

● పాల్గొన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,బీఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 11:** జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉపఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దివంగత నేత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గారు ఘనవిజయం సాదిస్తారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు,జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికలు జరగనున్న సందర్బంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి నివాసములో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,యల్ రమణ,ఎమ్మెల్యేలు లక్ష్మా రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కార్పొరేటర్ సోమా శేఖర్ రెడ్డి,ఆయా కాలనీ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ లోని సోమాజి గూడ డివిజన్ ఎన్నికల ఇంచార్జిగా నియమితులైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ తప్పకుండా విజయం సాధిస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని హైదరాబాద్ పట్టణ ప్రజలు మర్చిపోలేరని,ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్‌కి జూబ్లీహిల్స్ పట్టణ ప్రజలకు గట్టిగా బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఈ ఉపఎన్నికలలో ప్రజలకు వివరిస్తామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెరుగుతున్న అద్దె ఎలక్ట్రిక్ బస్సులు

● సందిగ్ధంలో 15,000 మంది ఉద్యోగుల భవిష్యత్తు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దశలవారీగా ఆర్టీసీ సొంత బస్సులు మాయం అవుతున్నాయని,ఎలక్ట్రిక్ బస్సులు అద్దెకు తెచ్చి నడపడం వల్ల 15,000 మంది కార్మికుల ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని ఆర్టీసీ కార్మిక సంఘాల ఆందోళన.ఎలక్ట్రిక్ బస్సుల పేరిట జరిగే ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతున్న ఆర్టీసీ ఉద్యోగులు.హైదరాబాద్ పరిధిలో ఉద్యోగాలు కోల్పోయే కార్మికులను వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వాలని,ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని ఆర్టీసీ యాజమాన్యం కుట్ర చేస్తుందని ఆరోపిస్తున్న కార్మిక సంఘాలు.ఆర్టీసీ బస్సులను ప్రైవేటు సంస్థలు నడపడం వల్ల సంస్థకు ఎలాంటి లాభం లేదని,ప్రధాన మంత్రి సబ్సిడీ కూడా ప్రైవేటు సంస్థలకే వస్తుందని ఉద్యోగుల వ్యాఖ్యలు.ఉచిత బస్సు పథకానికి,ప్రైవేటు బస్సుల ప్రక్రియ తోడైతే,ప్రజల మీద మోయలేనంత భారం పడుతుందని ఆర్టీసీ కార్మికుల విశ్లేషణ.ఎలక్ట్రిక్ బస్సులు ప్రైవేట్ సంస్థలకు ఇస్తే ఉద్యోగులకు, ఆర్టీసీ సంస్థకు నష్టమే మిగులుతుందని,ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు.

# చేనేత రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్

● పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బేతి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి నరసింహులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బేతి రాములు ు జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి నరసింహులులు సంయుక్తంగా విలేకరులతో మాట్లాడుతూ చేనేత రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం రూ 1000 కోట్లు కేటాయించామని,చెనేత కళాకారుల వ్యక్తి గత ఋణాలు మాఫీ చేశామని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గత ఏడాది 9 సెప్టెంబర్ 2024 న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఐ ఐ హెచ్ టీ ప్రారంభోత్సవంలో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు చేనేత వ్యక్తిగత రుణాలు రూ 33 కోట్లు మాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సీఎం మాఫీ చేస్తామని సభలోనే ప్రకటించనా!నేటి వరకు ఏ ఒక్క నేత కళాకారునికి ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదు.చేనేత అభయహస్తం పథకం అంటూ నేతన్న భరోసా కింద సంవత్సరానికి చేనేత కళాకారునికి రూ,,లు18000, అనుబంధ కళాకారునికి రూ,,లు 6000 వీటిని రెండు దఫాలుగా రూ 9000 లు , రూ 3000 లు నేతన్నల అకౌంట్లో జమ చేస్తామని చెప్పి 6 నెలలు గడిచిపోయిన వారి అకౌంట్లో జమ కాకపోవడంపై వారు మండి పడ్డారు . వ్యవసాయం తరువాత అతి పెద్ద గ్రామీణ చేనేత వ్యవస్థపై ఎందుకు ఇంత చిన్నచూపు అని ముఖ్యమంత్రిని ఆయన ప్రశ్నించారు.గత నాలుగు ఐదు రోజుల క్రితం మరో ముగ్గురు చేనేత కళాకారులు ఆత్మహత్యలకు పాల్పడినారు అంటూ వారు ఈసందర్భంగా గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చేనేత కళాకారులు రుణమాఫీని తక్షణమే ప్రకటించి వారికి కొత్త రుణాలను ఎలాంటి షరతులు లేకుండా ప్రతి చేనేత కార్మికుడికి రూ,,లు 5,00,000 రుణాలను అందించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఆడెపు బాలస్వామి,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్,నాయకులు బేతి శ్రీనివాస్,మెరుగు కృష్ణమూర్తి, భోగ సంతోష్ కుమార్, నారాయణ లక్ష్మీనర్స్,చిట్టిమిల్ల జలంధర్ మరియు చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# కిస్టాపురంలో సరోజన మృతి

- పరామర్శకు వెళ్లిన సమ్మయ్య గౌడ్, ప్రగాఢ సానుభూతి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (తొర్రూర్) సాంబ అక్టోబర్ 11:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిస్టాపురం గ్రామానికి చెందిన తుమ్మ పరమేశ్వర్ తల్లి తుమ్మ సరోజన అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ మండల నాయకుడు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ స్థాపకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి చేరుకుని కుటుంబాన్ని ఓదార్చారు. సరోజన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వర్ కుటుంబానికి ధైర్యం నింపారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్, చాగంటి రామ్, మోడెం రాజు, రవి, శీను మహేందర్, నాని, సిద్ధు పాల్గొన్నారు.

# నిరుగొండ ఉపేందర్ గౌడ్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** బొమ్మలరామారం మండలం తూముకుంట గ్రామ నివాసీ నిరుగొండ ఉపేందర్ గౌడ్ హైదరాబాద్ ఈసీఐఎల్ నాగారం లోని నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్. నూతన గృహప్రవేశం చేసిన నిరుగొండ ఉపేందర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆలేరులో అఖిలపక్ష రాజకీయ రైతు సంఘాల సమావేశం

- 13న ఆలేరు పాల సెంటర్లో నియోజకవర్గ స్థాయి సదస్సు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో అఖిల పక్ష రాజకీయ,రైతు సంఘాల నాయకుల సమావేశం.పెండింగ్లో ఉన్న పాడి రైతుల బిల్లులను వెంటనే చెల్లించాలని,మదర్ డైరీని రక్షించాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు13(సోమవారం)నాడు ఆలేరు పాల సెంటర్లో నియోజక వర్గ స్థాయి సదస్సును నిర్వహించాలని అఖిల పక్షం నిర్ణయించడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయని కాంగ్రెసు ప్రభుత్వం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయని కాంగ్రెస్ ప్రభుత్వం?మా ప్రభుత్వాన్ని గెలిపిస్తే చట్ట సభలో అవకాశం ఇస్తామన్నారు మరియు నామమినేటడ్ పోస్టులు కల్పిస్తామన్నారు.ఏదీ నేరవేర్చలెదు. అందువలన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నాం.ఉద్యమకారులకు ఎలాంటి అవకాశం ఇవ్వలెదన్నారు.మాట మార్చిన రేవంత్ రెడ్డిని కలవడానికి వెళ్తే అపాయిట్మెంట్ దోరకని పరిస్తితి. వాట్సప్ ద్వారా సమాచారం పంపడం జరిగింది అయినను స్పదించని ముఖ్యమంత్రి అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి అన్నారు.



## బస్వాపురం రిజర్వాయర్ గురించి కలెక్టర్‌కి బిజెపి శ్రేణుల వినతిపత్రం

**- బిజెపి శ్రేణుల అక్రమ అరెస్ట్ చేసి రూరల్ పోలీసుస్టేషన్‌కి తరలింపు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి మండలం బస్వాపురం రిజర్వాయర్ గురించి కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడానికి వెళుతున్న క్రమంలో పోలీసులు బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ని మరియు కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్,జిల్లా కార్యదర్శి కామటికారి కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,కిసాన్ మోర్చ అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు బలరాం,దయ్యాల కుమారస్వామి,మంగు నరసింహ,పార్టీ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేసి భువనగిరి రూలర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

## రేపు పల్స్ పోలియో ప్రోగ్రాంకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

**- డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 11:** రేపు ఆదివారం 12 అక్టోబర్ రోజున నిర్వహించే సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ దినోత్సవం లో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమమును తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, హనుమకొండ లో నిర్వహిస్తున్నారు అని, అందుకుగాను మన షాద్ నగర్ డివిజన్లో అన్ని మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేపు నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రామ్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. రేపు నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రాం లో షాద్ నగర్ డివిజన్లోని మొత్తం 0 నుండి 5 సంవత్సరంల పిల్లలు 35,267 మంది కి చుక్కలు వేయను ఉన్నామని తెలియజేశారు. ఇందుకుగాను 289 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బూతులలో 1168 మంది ఆరోగ్య సిబ్బంది, మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, 29 మంది రూట్ సూపర్వైజర్లు పనిచేస్తున్నారని, 6 మొబైల్ టీమ్లు పనిచేస్తున్నాయని, డివిజన్లో 11 ట్రాన్సిస్ట్ (బస్టాండ్ లో మరియు రైల్వే స్టేషన్లు) పాయింట్లలో బూతులు ఏర్పాటు చేశామని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. బూతులలో పోలియో చుక్కలు వేసుకుని పిల్లలకు 13 మరియు14 తేదీలలో ఇంటింటి సర్వే చేసి పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. విజయలక్ష్మి షాద్నగర్ డివిజన్లోని ప్రజల అందరికీ తెలియజేయడము ఏమనగా..! 0 నుండి 5 సంవత్సరంలో పిల్లలందరి కి కూడా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు.

## బి.సిల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల.శ్రీధర్ యాదవ్**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** రాష్ట్రంలో బి.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల.శ్రీధర్ యాదవ్ మండి వడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన అంశంపై శనివారం ఆయన స్పందించారు.బి.సిల హక్కులు,అవకాశాలను రక్షించాల్సినా బాధ్యత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు.నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బి.ఆర్.ఎస్ అధినేత కే.సి.ఆర్ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొనిపోయి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు.కానీ,ప్రస్తుతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్,బి.జె.పి లు బి.సి లను మోసం చేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని,బి.ఆర్.ఎస్ పాలనలో బి.సి లకు గౌరవం,హక్కులు సమానంగా లభించాయని స్పష్టం చేశారు..

## పాడి రైతులను నిండా ముంచుతున్న మదర్ డైరీ పాలక వర్గం

- 4 నెలలుగా 8 బిల్లులను ఆపడంలో అంతర్యం ఏమిటి?
- ఆలేరు పాల సెంటర్ ముందు అఖిల భారత రైతుకూలీ సంఘం ధర్నా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** కరువు కాలంలో,పశుగ్రాసం లేని కష్ట కాలంలో కూడా గ్రామీణ ప్రాంతాలలో రైతులు పాడిమీదనే ఆధారపడి తమ అవసరాలను తీర్చుకున్నారని,అలాంటి పాడి రైతులను నేడు మదర్ డైరీ పాలక వర్గం వరుసగా నాలుగు నెలల నుండి 8 పాల బిల్లులను చెల్లించకుండా నిండా ముంచుతుందని,మదర్ డైరీలో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,చైర్మన్,పాలక వర్గంలోని కొంత మంది లక్షల అవినీతికి పాలుపడుతున్నారని ఫలితంగా మదర్ డైరీ లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నదని, చివరికి సంస్థ ఆస్తులను అమ్మే స్థితికి వచ్చారని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)రాష్ట్రఅధ్యక్షుడు మామిడాల బిక్ష పతి,జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్యలు విమర్శించారు.శనివారం నాడు అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)ఆధ్వర్యంలో ఆలేరు పాల సెంటర్ ముందు ధర్నా నిర్వహించారు.మదర్ డైరీ పాల రైతులకు వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, మదర్ డైరీలో అవినీతి అక్రమాలను అరికట్టాలని,మదర్ డైరీని రక్షించాలని,మదర్ డైరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్గా జీతాలు చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం పాల సెంటర్ మేనేజర్ కు సమస్యలతో కూడిన మెమొరాండమును ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, కొలనుపాక,ఇక్కుర్తి పాల సంఘం ఛైర్మన్లు మామిడాల సోమయ్య, చిరబోయిన రాజయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,మారుజోడు సిద్దేశ్వర్,ఇక్కిరి శ్రీనివాస్, మామిడాల బాల మల్లేష్,కల్లెపు చంద్రయ్య,కొమ్మిడి గోపాల్ రెడ్డి, బాహుపేట మాజీ పాల ఛైర్మెన్ బూషె శ్రీశైలం,పంజాల మురళి, కొలనుపాక పాల డైరెక్టర్ పోతు ప్రవీణ్,బుడిగే లక్ష్మయ్య,వడ్డేపల్లి సాయి,ఎం.డీ.జహంగీర్,వంగాల మధుసూదన్ రెడ్డి,బుడిగే ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.


## బీసీలు ఆత్మగౌరవం రాజకీయ రిజర్వేషన్లు వాటా కోసం ఐక్యత పోరాటం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోనీ శేషయ్యనగర్లో బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు ఆలేటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను తాత్కాలికంగా హైకోర్టు స్టే ఇవ్వడం ద్వారా ఆగిపోవడం బాధాకరం రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీలు ఆత్మగౌరవం రాజకీయ రిజర్వేషన్లు వాటా కోసం ఐక్యత పోరాటం చేయాలని హైకోర్టు స్టే విధించడంలో బీసీలకు తీరని అన్యాయం జరిగింది.బీసీలు ఉద్యమానికి ఒక రూపం వచ్చే సమయం ఆసన్నమైందని బీసీ రిజర్వేషన్ పెంచిన ప్రతిసారి రిజర్వేషన్ను వ్యతిరేకులు కోర్టు ద్వారా అడ్డుకుంటున్నారు. కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ కోరాలని అన్నారు.బీసీ రిజర్వేషన్ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడం నోటికాడి ముద్ద ఎత్తకొట్టడమే అని అన్నారు.బీసీలను రాష్ట్రంలో ఒక వేదికై మన 42% రిజర్వేషన్ సాధనకై ఉద్యమిద్దమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మోటకొండూర్ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం,బీసీ హక్కుల సాధన సమితి మోటకొండూర్ మండల కమిటీ నాయకులు జివిలికపల్లి పాండు,తండా రాములు,ఎండి గుంశీ, మామిడాల కనకయ్య,ఎత్తరి యాదగిరి,మైసయ్య,సీసా ఇస్తారి, చెరుకు అనీలు,తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవ అవగాహనా సదస్సు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 11:** మాత, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రతియేటా పోషకాహారం పై అవగాహనా కల్పిస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ఈ రోజు ఫరూక్ నగర్ లో 12.వఅంగన్వాడీ సెంటర్ ముస్లిం కమ్యూనిటీ హల్ లో ఐసిడిఎస్ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలు, బాలింతలు, తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య సంరక్షణ పై అంగన్వాడీ టీచర్లకు అవగాహనా కల్పించారు.గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకహారం, చిన్నపిల్లల అన్నప్రాసన ఆరోగ్య సంరక్షణ వాటి వాటిపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఫెమినా మహిళా మండలి నాయకురాలు అలియా సుల్తానా అధ్యర్యంలో ముస్లిం మహిళలు పోషకాలు గల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ, ఫెమినా మహిళా మండలి నాయకురాలు అలియా సుల్తానా, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్.నుశ్రత్ బేగం షాద్ నగర్ సెక్టర్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వధించిన రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పరసన్ బండ్రు శోభారాణి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** పెద్ద అంబర్ పెట్ నిధి కన్వెన్షన్ లో శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్ కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 28న చౌటుప్పల్లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** నిరంతరం కల్లు గీత కార్మికుల హక్కులు వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభలు అక్టోబరు 28న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్లో జరుగుతున్నవని ఈ మహాసభలు జయప్రదానికి జిల్లాలోని కల్లుగీత కార్మిక సోదరులందరూ సహకరించి పాల్గొనాలని కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు గీత కార్మిక సోదరులను కోరారు.శనివారం రోజు కల్లుగీత కార్మిక సంఘం ఆత్మకూరు(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలోని గీత కార్మికులను కలిసి జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలను అందించి వారిని జిల్లా మహాసభలకు ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లోని సొసైటీ అధ్యక్షులు సాదరంగా ఆహ్వానం పలికి మహాసభల జయప్రదానికి సహకరిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవ అధ్యక్షుడు పంజాల నరసయ్య,మండల అధ్యక్షుడు గడ్డం దశరథ,మండల కార్యదర్శి గుండెగాని ఐలయ్య, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు ముద్దసాని పెద్ద శంకరయ్య గౌడ్, పల్సం రాజు గౌడ్,పంజాల నవీన్ గౌడ్,పంజాల సత్తయ్య గౌడ్, భత్తిని నరేష్ గౌడ్,లగ్గాని లక్ష్మీనారాయణ గౌడ్,కట్టెకోల చిన్న రాములు,గంధ మల్ల శ్రీను గౌడ్,బబ్బురి రాములు,రమేష్, రాగటి యాదగిరి గౌడ్,ముత్యాల మల్లేశం గౌడ్,చెరుకు మల్లేశం గౌడ్, దంతూరి ఎల్లయ్యగౌడు, ఆయిలి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామములో శుక్రవారం రోజున మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు తల్లి మరణించినది తెలుసుకొని ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ నాగేష్ తండ్రి మచ్చ వెంకటయ్య ఇటీవల మరణించారు.నా కుటుంబాన్ని కూడా మాజీ శాసనసభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం మాజీ జడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపిపీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్ మాజీ అధ్యక్షులు మిరియాల బిరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య,సుంకరి అంజయ్య, ఆకుల వెంకయ్య,సుబ్బురు కనకయ్య,సుంకరి సురేందర్, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్,గజ్జలి పరశురాములు, మండల బిఆర్ఎస్వీ సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,ఆకుల ఉపేందర్,ఆకుల నరేష్,కాలే సురేష్,తదితరులు పాల్గొన్నారు. గజ్జెల్లి యాదగిరి,ఆకుల ప్రభాకర్, గజ్జెల్లి యాదగిరి,గజ్జెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను నిత్యం నానా ఇబ్బందులు పెడుతున్న వరంగల్ రీజియన్ డిపోల డ్రైవర్లు కండక్టర్లు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ప్రయాణికులను నిత్యం నానా ఇబ్బందులు పెడుతున్న వరంగల్ రిజియన్ డిపోల డ్రైవర్లు కండక్టర్లు. సాయంత్రం అయిందంటే ఉప్పల్ రింగ్ రోడ్ నుండి ఆలేరుకు రావాలంటే గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి.డబ్బులు పోయినా పర్వాలేదని డీలక్స్ బస్సు ఎక్కుదామంటే అందరూ ఆర్టీసీ వారు ఆలేరులో హాల్టు ఉన్న గాని బస్సులోకి తీసుకోవడం లేదు.చీకటిబడితే ఎక్స్ప్రెస్ బస్సులు సైతం ఆలేరు పట్టణంలోకి రావు ఒకవేళ బస్సులోకి తీసుకున్న బైపాస్ లోనే దింపి వెళుతున్నారు.అర్ధరాత్రి సమయాన మహిళలు వికలాంగులు వృద్ధులు ఉంటే వారి పరిస్థితి వర్ణనాతీతం. హైదరాబాదులో వివిధ డిపోలలో పనిచేసే ఆలేరు ప్రాంతం ఆర్టీసీ కార్మికులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు.ఈ సమస్యను వరంగల్ పరిధిలోని డిపో మేనేజర్ల రీజినల్ మేనేజర్ వారికి పలుమార్లు సమస్యను ఆలేరు ప్రాంతం వారు విన్నవించిన కూడా ఫలితం లేకుండా పోయింది. ఇకనైనా ఆలేరు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను.లేనిపక్షంలో ప్రజలంతా కలిసి మరోమారు బస్సుల కోసం ఉద్యమించక తప్పదు అంటున్న భారతీయ జనతా పార్టీ ఆలేరు మండల నాయకులు బందెల సుభాష్.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ అక్టోబరు 28న చౌటుప్పల్ లోని ఎస్ యం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహా సభను విజయవంతం చేయాలని కోరుతూ తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు దత్తాయపల్లి గ్రామంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్,మండల అధ్యక్షుడు మారగోని శ్రీరా%శీ%మూర్తి గౌడ్,తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కొండం బాలయ్య గౌడ్, మండల నాయకులు,ఎరుకల స్వామి గౌడ్,కరె రాజ్ కుమార్ గౌడ్,నాయకులు కొండం నర్సింహులు గౌడ్,పాల బాల్ శెట్టి గౌడ్,పాల జెమ్మయ్య గౌడ్,కూరెళ్లి రాజాలు గౌడ్, పాల నర్సింహులు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,పాల చంద్రయ్య గౌడ్,పాల హరీశ్ గౌడ్, మార్క మల్లేష్ గౌడ్,కానుగు శ్రీను గౌడ్,బాల్ రాజ్ గౌడ్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసీసీ అధ్యక్షుల ఎంపికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రతి బలోపేతమే లక్ష్యంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 11:** నేడు జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో డీసీసీ ఎన్నికల అబ్జర్వర్, ఒడిశా రాష్ట్రానికి చెందిన దుబాసిస్ పట్నాయక్, పీసీసీ కోఆర్డినేటర్లు శ్రీకాంత్ యాదవ్, ఎండీ. ఆవేజ్, జువ్వాడి ఇందిరా రావు,ప్రస్తుత జనగాం జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, జనగాం జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షులను నియామక ప్రక్రియ ప్రారంభిస్తున్నాం అని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తికి మద్దతు ఇవ్వాలని కోరారు.అలాగే డీసీసీ ఎంపిక ప్రక్రియలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకులు సహకరించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా జిల్లాలో ఉన్న 3 నియోజకవర్గాల్లో ఉన్న నాయకులను, కార్యకర్తలను కలిసి వారి యొక్క అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. నాయకుల,కార్యకర్తలనాయొక్క అభిప్రాయాలను అధిష్టానానికి పంపి పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తిని డీసీసీ పదవికి సిఫారసు చేస్తామని అన్నారు. దుబాసిస్ పట్నాయక్ మాట్లాడుతూ...అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ప్రతి కార్యకర్త,నాయకులు పాల్గొని సహకరించాలని కోరారు.

# డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంచె వరకు పోరాటం ఆగదు

- ఎన్నికల కోడ్ ముందు లబ్దిదారులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- దశలవారీగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తున్నాం
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండీ యాకుబ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 11:** తొర్రూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అధికారులు నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకుబ్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డు లో నిర్మించిన 284 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ అనంతరం రెండో విడత డబల్ బెడ్ రూమ్ ల దగ్గర లబ్ధిదారులందరితో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ లు మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచేవరకు పోరాటం ఆగదని, అధికారుల మాట ప్రకారం ఎన్నికల కోడ్ తర్వాత అని హామీ ఇచ్చిన హామీని అధికారులు లబ్ధిదారులకు ఇల్లు పంచి మాట నిలబెట్టుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తయి సరైనటువంటి రక్షణ లేక శిధిలావస్థకు చేరుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు పూర్తయి సుమారు నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇండ్లు పంచడం లేదని, కాంగ్రెస్ హయాంలోనైనా ఇండ్లు పంపిణీ చేస్తారా లేదో అని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారందరికీ పంచాలని లేనియెడల పోరాటం దశలవారీగా ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.పార్టీ మండల నాయకులు డోనుక దర్గయ్య, జమ్మల శ్రీను, రవి, సోమయ్య, అమీర్, పంపన శోభ, ఎడ్ల ధర్మయ్య, సాయిలు, వరలక్ష్మి, శ్రీలత, షమీన, అరుణ,అమీనా, గుజ్జ రేణుక, భవాని నాగమణి రాధ, రేవూరి శ్రీను, అఖిల్, బండి వసంత, మంగళపల్లి కృష్ణ, అరుణ, పాల్గొన్నారు.

# స్త్రీలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 11:** స్త్రీలు అని రంగాల్లో సాధికారిక సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని మొట్టమొదట ఈ దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. విద్యార్థిని లు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదని అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: సీడీపీఓ ఉదయ

- వెలిజర్లలో ఘనంగా పోషణ అభియాన్ మహొత్సవం



**తొలి అక్షరం/ఫరూక్‌నగర్, అక్టోబర్11:** ఫరూక్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామ పరిధిలోని పిల్లి కుంట తండా అంగన్‌వాడీ కేంద్రంలో "పోషణ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ ఉదయ, సూపర్‌వైజర్ జయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.చిన్నారులకు పోషక ఆహారాన్ని స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని, కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయని, ప్రోటీన్లు కండరాల నిర్మాణంలో సహాయపడతాయని వివరించారు.అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు వంటి వివరాలను నిరంతరం పరిశీలించి, పోషక లోపం ఉన్న చిన్నారులకు అదనంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు సమయానికి పాలు, గుడ్లు, చిరుధాన్యాలు, కూరగాయలు వంటి ఆహార పదార్థాలను తీసుకోవడం చాలా అవసరమని తెలిపారు.ఈ సమావేశంలో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు "శ్రీమంతం" కార్యక్రమం నిర్వహించగా, చిన్నారులకు "పోషణ మహొత్సవం"ను ప్రదర్శన రూపంలో ఏర్పాటు చేశారు. పిల్లలతో కలిసి పౌష్టికాహారం ప్రాముఖ్యతపై చిన్నచిన్న పాటలు, నినాదాలు ప్రదర్శించడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా సీడీపీఓ ఉదయ మాట్లాడుతూ....ప్రతి ఇంటిలో పౌష్టికాహారం అందేలా చూసుకోవడం మనందరి బాధ్యత. ఆరోగ్యవంతమైన తల్లి ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.సుజాత, బి.సుజాత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై పోషణ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనగాం,మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పీసీసీ అబ్జర్వర్‌గా నియమితులైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- నేడు జనగాంలో పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం కానున్న అబ్జర్వర్లు





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 11:** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా, భారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణలో అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు (డీసీసీ లు) కొత్త అధ్యక్షులను నియమించుటకు అబ్జర్వర్ లను నియమించింది. అందులో భాగంగా జనగాం, మహబూబాబాద్ జిల్లాలకు అబ్జర్వర్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ నియమితులయ్యారు. అబ్జర్వర్ లుగా ఒడిశా కు చెందిన మాజీ శాసన సభ్యులు దుబాసి పట్నాయక్, శ్రీకాంత్ యాదవ్, అవేజ్ ఉన్నారు. వారం రోజుల పాటు మండల, తాలూకా, జిల్లా స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశమై అందరి అభిప్రాయాలను సేకరించి డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులైన వారి జాబితాను ఏఐసిసి కి సమర్పించనున్నారు.

# ఎస్‌జిటీ పోస్టులను రద్దు చేయడం సరైనది కాదు

- ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 11:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో శనివారం టిపిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.సర్వీస్ లో ఉన్న సీనియర్ టీచర్స్ కు టెట్ అవసరం లేకుండా ప్రభుత్వం సుప్రీంకోర్టులో త్వరలో రివ్యూ పిటిషన్ వేయాలని. కామన్ సీనియారిటీతో ఎల్ ఎఫ్ ఎల్ ప్రమోషన్ ఉండాలనీ రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలోని ఎస్ జి టి సర్ ప్లేస్ పోస్టులను తగ్గించి హైస్కూల్ లో పి ఈ టి పోస్టులు ఇస్తే ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం అవుతాయి.కావున అవే పోస్టులతో ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ,ఒక ప్రధానోపాధ్యాయున్ని మరియు ఒక వ్యాయామ ఉపాధ్యాయున్ని నియమించాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి టి రవీందర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరు టీచర్లతో 18 సబ్జెక్టులు బోధిస్తూ నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సవరించి ప్రాథమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఒక హెడ్మాస్టర్ను మరియు ఒక వ్యాయామ ఉపాధ్యాయున్ని ఇవ్వాలని తెలిపారు.ఈకార్యక్రమంలో నరసింహులపేట టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, దంతాలపల్లి టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, టిపిటిఎఫ్ బాధ్యులు వెంకట్రామ నరసయ్య, ఏ యాకయ్య, పాషా, బొమ్మ శ్రీనివాస్, కే ఆంజనేయులు, భోగ సంపత్, కే సురేష్, అయితా కృష్ణ, మాదాసు రాములు, జి సంతోష్, ఎం యాకన్న, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎం.పి.పి పోకల రాజు



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 11:** మాడుగులపల్లి మండలం కల్వేలపాలేం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండపూనేని సురేష్ కుమారుడు అభినయ్ వివాహ వేడుకకు మాజీ ఎంపీపీ పోకల రాజు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో , గడ్డమీది సైదుల ,మాజీ సర్పంచ్,కేసాని పూర్ణయ్య, బి ఆర్ యస్ గ్రామ శాఖ ,నాంపల్లి జగన్,హరి బాబు పాస్టర్,సందీప్ తదితరులు పాల్గొనారు.

## మార్కెట్ స్థలం పర్యవేక్షణ



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** ఇంద్రపాలనగరంలో ఉన్న గ్రామ రైతులకు ఈ సంవత్సరం మార్కెట్ సరిగ్గా లేకపోవడంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని రైతు పక్షపాతిగా నిలిచిన రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ చౌరవతోవలిగొండ రామన్నపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం కలసి బోగారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన 17 ఎకరాల స్థలంలో రైతులకు వడ్లు ఆరబెట్టుకోవడానికి స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ,ఇట్టి కార్యక్రమంలో బోగారం మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి గ్రామ ఉప సర్పంచ్ గర్ధాసు సురేష్ వి బి కే శివగల్ల ఆశాజ్యోతి, సీనియర్ నాయకులు పాదం సత్యనారాయణ, శివగళ్ల ముత్యాలు మల్లం మల్లేశం పబ్బు రమేష్ కొండం లింగారెడ్డి సింగన బోయిన కృష్ణ ఊళ్లే కృష్

## ములుగు వైపు అందరి చూపు..!




**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 11:** కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ములుగులో హీటెక్కిస్తున్నాయి. డీసీసీ అధ్యక్ష పీఠం కోసం మంత్రి సీతక్కకు చెమటలు పట్టేలా చేస్తున్నాయి.డీసీసీ కోసం కుమారుడు కుంజ సూర్య ఆశిస్తుండగా, మరోపక్క తన అనుచరుడిగా ఉన్న పైడాకుల అశోక్ సైతం మరోమారు పీఠం కోసం పోటీ పడుతున్నారు. ఇప్పటికే ZPTC స్థానం రిజర్వు విషయంలో నొచ్చుకున్న అనుచరుడు, డీసీసీ విషయంలో మంత్రి కుమారుడు పోటీ పడుతుండడంతో ఏం జరగనుందని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మిర్యాలగూడలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి

- యాక్టీవ స్కూటీ, రెండు సెల్ ఫోన్లు,ఒక గ్లామర్ బైక్, 1500 రూపాయల నగదు స్వాధీన పరుచుకున్న వన్ టౌన్ పోలీసులు



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 11:** మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు నివసిస్తున్నటువంటి రమావత్ విజయ, తన కుమారుడు రమావత్ వినోద్ రాథోడ్ లు కలిసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం రాగా, దాంతో పోలీసు వారు ఆ ఇంటి పై దాడి చేయగా ఆ తల్లి కొడుకుల తో పాటు ఒక సెక్స్ వర్కర్ /బాధిత మహిళ, ఒక విటుడు దొరికినారు. వారి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు ఒక యాక్టివా స్కూటీ ఒక గ్లామర్ బైక్ తో పాటు 1500 రూపాయల నగదు నాలుగు నిరోద్ ప్యాకెట్లు స్వాధీన పరుచుకోవడం జరిగినది. దీనిపై మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. పట్టణంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (తొర్రూర్) సాంబ అక్టోబర్ 11:** కట్టంగూరు మండలం పాముసుగుండ్ల గ్రామానికి చెందిన బండారు రవి రాజేశ్వరి ల కుమారుడైన బండారు కళ్యాణ్ రామ్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి కట్టంగూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్ బండారు గణేష్ లింగయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ



**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 11:** మండలంలోని చెల్పూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు తల్లి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రేగొండ మండలంలోని రావులపల్లి గ్రామంలోని అన్నవరపు రమ మరణించగా వారి కుటుంబ సభ్యులను, రేగొండ మండల కేంద్రంలోని బండి కాంతమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంకి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు

- హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం
- మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్



**తొలి అక్షరం/మరిపెడ అక్టోబర్ 11:** హైకోర్టు స్టేకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి, రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను పణంగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ ఆరోపించారు. శనివారం మరిపెడ లో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం పట్ల, కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని మరిపెడ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్ తెలిపారు. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈరోజు ఓబీసీలు ఎదుర్కొంటున్న దురవస్థకు కారణమని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి, న్యాయపరమైన లొసుగులను సరిచేసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.మధ్యప్రదేశ్లో 57 శాతం రిజర్వేషన్ల కోసం బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడుతోందని, కాబట్టి బిజెపి రిజర్వేషన్లకు మద్దతుగా నిలుస్తోందని వివరించారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కేవలం ఓట్ల కోసం, రాజకీయ స్వలాభం కోసం బీసీలకు అన్యాయం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల, వారి సాధికారత పట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని అన్నారు.

# బీసీల ఓట్లతో అధికారం... ఇప్పుడు మోసం! 42% రిజర్వేషన్లను తుంచేసిన కాంగ్రెస్ కపట నాటకం

**బట్టబయలు రాజుల కొత్తపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు మలిదశ ఉద్యమకారుడు మధుకర్ రజక ఆగ్రహం!**

**రాజుల కొత్తపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మలిదశ ఉద్యమ గాయకుడు చీనూరి మధుకర్ రజక ఘాటుగా విమర్శ**

**“ప్రజాపాలన అంటూ వాగ్దానం... కానీ వర్గపాలనే కొనసాగుతోంది” అంటూ మండిపాటు**

**కోర్టు తీర్పు కాంగ్రెస్ అజ్ఞానం, కపట రాజకీయాల ఫలితమని ఆరోపణ**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కేవలం నాటకం ఆడిందని తేల్చారు**

**“బీసీలను మోసం చేసిన ఈ ప్రభుత్వం గద్దెదిగి తీరాలి” అని పిలుపు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (తొర్రూర్) సాంబ అక్టోబర్ 11:** రాజుల కొత్తపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మలిదశ ఉద్యమ గాయకుడు చీనూరి మధుకర్ రజక మాట్లాడుతూ నిన్న కోర్టు ఇచ్చిన బీసీ 42 శాతం రిజర్వేషన్లపై తీర్పు తెలంగాణ బీసీ సమాజం మనసును కదిలించిందని అన్నారు. ఈ తీర్పుకి అసలు కారణం కాంగ్రెస్ ప్రభుత్వ కపట రాజకీయాలేనని మధుకర్ రజక తీవ్రంగా విమర్శించారు. “రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేయడంలో కొత్త చరిత్ర సృష్టించింది. ఓట్ల సమయంలో ‘బీసీలకు న్యాయం చేస్తాం’ అని డిక్లరేషన్‌లు ఇచ్చి, ఇప్పుడు కోర్టులో సరైన సాక్ష్యాలు, డేటా సమర్పించక బీసీల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది కాంగ్రెస్ అసలు ముఖం – మాటల్లో ప్రేమ, చేతల్లో మోసం!” అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నుండి అధికారులు, చైర్మన్లు, సలహాదారులు వరకు అన్ని పదవులు ఒకే వర్గం వ్యక్తుల చేతుల్లో ఉండటం ప్రజాస్వామ్యానికి అవమానమని మధుకర్ రజక వ్యాఖ్యానించారు. “ప్రజాపాలన అంటూ వాగ్దానం చేసిన కాంగ్రెస్, వాస్తవానికి ‘వర్గపాలన’ను నడుపుతోంది. బీసీల హక్కులను, ఆత్మగౌరవాన్ని తుంచేస్తున్న ఈ ప్రభుత్వానికి చరిత్రలో చోటు ఉండదు” అని ఆయన పేర్కొన్నారు. అలాగే బీసీ రిజర్వేషన్లను కత్తిరించడం ద్వారా కాంగ్రెస్ తన అసలు స్వభావాన్ని బయటపెట్టిందని అన్నారు. “ఇది కేవలం రిజర్వేషన్ల సమస్య కాదు, ఇది బీసీ గౌరవానికి దెబ్బ. బీసీల ఓట్లు తీసుకుని వారినే అవమానించడం కాంగ్రెస్ పాత అలవాటు. ఇంకా మోసపోకండి ఈ వర్గపాలనకు ప్రజలు చరమగీతం పాడాలి” అని మధుకర్ రజక గర్జించారు. **చివరిగా ఆయన పిలుపునిచ్చారు** “తెలంగాణ ఉద్యమంలో బీసీలు రక్తం చిందించారు, ఆ బీసీలకే న్యాయం దక్కడం లేదు. ఇప్పుడు మళ్ళీ ఆత్మగౌరవ పోరాటం మొదలుపెట్టాలి. బీసీ రిజర్వేషన్లను తిరిగి సాధించే దిశగా ప్రజలందరూ ఏకమవ్వాలి. బీసీలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల తీర్పే సమాధానం అవుతుంది.”



## ఎన్నికల కంటే ముందే కోర్టే వేదిక: రిజర్వేషన్ తీర్పు కోసం గ్రామాలంతా ఆతృతలో...

**ఆలస్యమైన స్థానిక ఎన్నికల కంటే రిజర్వేషన్ చర్చలకే ఊపు**

**ఎంపీటీసీ, సర్పంచ్ ఆశావహులు కోర్టు తీర్పుపైనే దృష్టి**

**“కొత్త కేటాయింపులేనా? లేక పాత విధానమా?” అన్న అనిశ్చితి తీవ్రం**

**పసివాడి నుంచీ పెద్దవాడిదాకా గాలిలో వినిపించే మాట ఒక్కటే కోర్టు తలరాత రాసేది!”**



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 11:** ఇనుగుర్తి మండల పరిధిలోని గ్రామాలన్నింటిలోనూ ఒకటే చర్చ ఘోషిస్తోంది: “ప్రస్తుత రిజర్వేషన్ కొనసాగుతుందా? లేక పాత విధానానికే కోర్టు తిరుగుతుందా?” ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను ఆశగా గమనిస్తున్న నాయకులు ఎవరికైనా అవకాశం వస్తుందా కాదా అన్న అనుమానంలో నిశ్శబ్దంగా కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడొస్తాయో కంటే రిజర్వేషన్ ఎలా మారుతుందో అన్నదే ఇప్పుడు రాజకీయ లెక్కలకూ ప్రధాన అడ్డా అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామంటూ హామీ ఇస్తే, పాత పంచాయతీరాజ్ విధానం ప్రకారం మళ్లీ కేటాయింపులు జరగవచ్చన్న చర్చ కూడా సమాంతరంగా బలంగా వినిపిస్తోంది. దీంతో కొత్త ముఖాలకు ఆస్కారం దొరుకుతుందా లేక పాత నాయకుల తలరాత మళ్లీ తిరిగి తెరపైకి వస్తుందా అన్న అనుమానంలో ఆత్రుత పెరిగిపోతోంది. గ్రామాల్లోని చిన్న పిల్లలకైనా వృద్ధ ముసలివారికైనా వినిపిస్తున్న మాట ఒక్కటే ం “తీర్పే చెబుతుంది ఎవరికి టైం వచ్చింది, ఎవరికి టర్న్ పోయింది.” టీ దుకాణాల దగ్గరైనా, చౌరస్తాలపై గుమిగూడినా, ఇంటి ముంగిట కూర్చున్నాఇప్పుడు హాట్ టాపిక్ స్థానిక ఎన్నికలు కాదు, రిజర్వేషన్ భవిష్యత్తే. ఎన్నికల ఆలస్యం రాజకీయాలను నిలిపేస్తే, కోర్టు తీర్పు ఎదురు చూపు ఊహాగానాల్ని ఊపేస్తోంది. గ్రామస్థులు చెబుతున్న మాట ఒక్కటే “ఓటు వేయడానికి ముందే తీర్పే ఓటమి గెలుపు రుసుము తీసుకుంటోంది.”

## మతం కంటే మానవత్వం గొప్పది: జర్నలిస్టు కె.పీ.

- సమాజ సేవలోనే నిజమైన ఆనందం దాగి ఉంది





**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 11:** మతం, జాతి, వర్గ భేదాలకు అతీతంగా మానవత్వమే మహత్తరమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే నిజమైన పూజ అని సీనియర్ జర్నలిస్టు ఎం.డి. ఖాజా పాషా (కె.పీ) అన్నారు. శుక్రవారం పట్టణంలోని గంజ్ గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి పరవశంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా భక్తులకు, అక్కడ గంజ్ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులకు అన్నవితరణ చేశారు. పూజా కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతూ... పస్తులతో ఉన్నవారికి అన్నం పెట్టడాన్ని మించిన సేవ మరొకటి లేదు. మానవుడి చేతిలో ఉన్న శక్తి, సంపద, స్థానం ఇవన్నీ సమాజానికి ఉపయోగపడినప్పుడే పూజా ఫలితంగా మారుతాయని కె.పీ. స్పష్టం చేశారు. పూజలో కన్నా మానవ సాయంలోనే దైవత్వం ఉంటుంది అనే భావాన్ని ఆచరణలో చూపారని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం, శివాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ప్రముఖులు, భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు స్వరాజ్ బాబు, శివ నాగయ్య, మాణిక్యం తదితరులు నాయకత్వం వహించారు. అలాగే జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, రవి, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ మెంబర్ చేగూరి వేణుగోపాల్ పాల్గొని అన్నదాత కె.పీ. నీ ఆలయ కమిటీ ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, 28వ వార్డు గాంధీనగర్ కాలనీ 28వ వార్డ్ మాజీ మెంబర్ చేగూరి వేణుగోపాల్, చిల్కమారి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, వన్నాడ వెంకటేష్ గౌడ్, అంతటి కోటిలింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్ (లడ్డు), శేరి శ్రీనివాస్ రెడ్డి, అమరలింగేశ్వర ప్రవీణ్, ఏ అభిలాష్, గంద్రాతి మహేష్, బిక్కు మల్ల శ్రీనివాస్, శ్రీధర్, సుదీప్ జాదవ్ దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, తాడిశెట్టి ప్రకాష్,గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.

# మన ఊరు మన రోడ్లు మనమే బాగు చేసుకుందాం

- నంద్యాల బిక్షం రెడ్డి సింగిల్ విండో చైర్మన్ రామన్నపేట








**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మరియు రైతుల సహకారంతో50 వేల నుంచి లక్ష రూపాయలసొంత ఖర్చులతో రెండున్నర కిలోమీటర్ల రోడ్డును నిర్మించిన ముత్తిరెడ్డిగూడెం వాస్తవ్యులురామన్నపేట మండలం సర్నేనిగుడెం గ్రామపంచాయతీ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి బీటీ రోడ్డు లేక రైతులు గ్రామస్తులు సుమారు రెండున్నర కిలోమీటర్ల వరకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అసలే వానకాలం ఆ పైన రోడ్డు మట్టి రోడ్డు రైతులు తీవ్ర కష్టాలు పడుతూ బాటసారిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు వారి ఇబ్బందులను చూసి చెల్లించి పోయిన సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి తన సొంత గ్రామానికి బీటీ రోడ్డు మార్గం లేకపోవడం ఉన్న మట్టి కాస్త గుంతల మయంగా ఉండడం చలించిపోయి వెంటనే స్థానిక రైతులతో కలిసి సొంత ఖర్చులతో సుమారు 50 వేల నుంచి లక్ష రూపాయల ఖర్చు వరకు గ్రామంలో ఉన్న రైతులందరినీ ఏకం చేసి రెండున్నర కిలోమీటర్ల మట్టి రోడ్డును ట్రాక్టర్ల ద్వారా నూతన మట్టి తెచ్చి చదును చేయడం జరిగినది గ్రామ ప్రజలు అంతా ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి తెలిపినారు కన్నతల్లి లాంటి గ్రామానికి ఎల్లవేళలా రుణపడి ఉండాలని గ్రామంలో ఉన్న రైతులంతా సహకరించడం రెండున్నర కిలోమీటర్లను మట్టి రోడ్డు ద్వారా నిర్మించడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపినారు ఏది ఏమైనా మన ఊరు మన రోడ్లుఅనే కార్యక్రమం ఆచరణలోకి తీసుకువచ్చిన రామన్నపేట సింగల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డిని వివిధ గ్రామాల ప్రజలు మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు అభినందించినారు

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం: రామన్నపేట సిఐ ఎన్ వెంకటేశ్వర్లు**

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** రామన్నపేట పట్టణ కేంద్రంలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని వాహనాలు నడిపేవారు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హెల్మెంట్ ధరించకుండ, మద్యం తాగి వాహనాలు నడిపిన, త్రిబుల్ రైడింగ్ చేసిన చట్టరీత్య చర్య తీసుకుంటామని ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోరామన్నపేట ఎస్సై డి. నాగరాజు ఏ ఎస్ ఐ సురేందర్, పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో గడ్డి మందులు అమ్మకాలు జోరు

● అంత జీరో బిల్లు ● నాసిరక విత్తనాలు పురుగుల మందులు అమ్మకాలు ● పట్టించుకోని అధికారులు

● మండల కేంద్రంలో ఇంత అవినీతి జరుగుతున్న ఏఓ అడ్రస్ ఎక్కడ?: రైతుల ఆందోళన






**తొలి అక్షరం/నరసింహులపేట అక్టోబర్ 11:** మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పలు ఫెర్టిలైజర్ షాపులలో నాసిరకం విత్తనాలుధనార్జనే ధ్యేయంగా కొందరు ఫర్టిలైజర్ డీలర్లు, వ్యాపారులు నాసిరకం, విత్తనాలు పురుగు మందులు రైతులకు అంట కట్టి నిలువునా ముంచుతున్నరురైతులకు నకిలీ విత్తనాలు నిషేధిత పురుగు మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ పెడతామని డీలర్లకు, వ్యాపారులకు ఉన్నతాధికారులు హెచ్చరించినప్పటికిని క్రింది స్థాయి అధికారులు పట్టింపు లేని తనంతో రైతులకు ఇబ్బందులు అప్పులు తప్పడం లేదునర్సింహులు పేట మండలంలో ఫెర్టిలైజర్ షాపులు లైసెన్స్ లు ఒకరి పేరు మీద, వ్యాపారం చేసేది మరొకరుఎలాంటి అర్హతలు, అవగాహన,అనుభవం లేకుండానే తమ స్వలాభం కోసం రైతుల, గిరిజనుల, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని బయో, గడ్డి మందులు షాపుల్లో ఉన్న పెస్టిసైడ్ మందులు రైతులకు అంటగట్టి లక్షలు గడిస్తున్నారని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారుయాంకర్: కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టైన పరిస్థితి తెగులును నివారించి వరిపంటను కాపాడు కునేందుకు యత్నించిన రైతుకు డీలర్ ఇచ్చిన పురుగు నివారణ మందు శాపమైంది. రెండు ఎకరాల్లో నాటిన వరిపంట పూర్తిగా ఎర్రబారిపోయింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు జాగాటి రాంమూర్తి ఈ నెల 6న నర్సింహులపేట మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల షాపులో ప్రోపనోపాస్,ట్రైసైక్లోజోల్ అనే కంపెనీలకు చెందిన పిచికారీ మందులను కొనుగోలు చేశాడు. ఆ మందులను మూడు రోజుల క్రితం పిచికారీ చేయగా, రెండు ఎకరాల్లోని వరి మొత్తం ఎర్రబారింది. తనకు మందులు ఇచ్చిన డీలర్ పై చర్యలు తీసుకొని, పంట నష్టం అందేలా చొరవ తీసుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.మండల కేంద్రంలో ఉన్న అన్ని ఫెర్టిలైజర్ షాపులు తనిఖీలు చేయాలని పలు సంఘాల నాయకులు మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి నాసిరకం విత్తనాలు పురుగుల మందులు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు

# త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారు: సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్




**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 11:** మిర్యాలగూడ(U) ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాలు భాగంగా సీడీపీఓ మమత ఆదేశాల ప్రకారం శనివారం గాంధీ నగర్ సెక్టార్ పరిధిలో షెడ్యూల్ లో భాగంగా సూపర్వైజర్ నజీమా బేగం. మహమ్మద్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఒకసారి ఉపయోగించి, పడేసే ప్లాస్టిక్ సంచులు, వ్యర్థాలపైన పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా తల్లిపాలపై అవగాహన కల్పించడం కొరకు సమీప ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించడం జరిగింది. . అలాగే గర్భిణీ స్త్రీలు గృహ సందర్శన చేసి వారి ఇంట్లో ఉన్న పురుషులకి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలో వివరించాలి అని చెప్పడం జరిగింది. అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకునే ఆహార, త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలియచేశారు . కావున మన చుట్టూ ఉన్న పరిసరాలు వంట పాత్రలు తీసుకునే ఆహారము త్రాగే నీరు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం.మహమ్మద్ ,అంగన్వాడి టీచర్లు ఎల్లమ్మ,భారతి, వాణి, సైదమ్మ, హెల్పర్స్ రమణ, ఎల్లమ్మ, రాధ, కవిత లు, ఏఎన్ఎం మాధవి, ఆశ కార్యకర్తలు లక్ష్మీ, గీత ,గర్భిణీలు బాలింతలు, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఐపీఎస్ అధికారి ఆత్మహత్య

● ఐపీఎస్ అధికారి కే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి..?

● ఈ కేసును ఎట్టి పరిస్థితులలో సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలి

● కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య



**తొలి అక్షరం/మరిపెడ అక్టోబర్ 11:** హర్యానాలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ పోరన్ కుమార్ కుల వివక్ష అవమానానికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని ఇది ముమ్మాటికి అగ్రకుల లు చేయించిన హత్య అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో బాణాల ఎల్లయ్య అధ్యక్షతన కెవిపిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ ఒక ఐపీఎస్ ఆఫీసర్ స్థాయిలో దళితుడికి ఇంత అవమానం జరిగితే ఆ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన వెల్లడించారు. దేశంలో నేడు ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని విషతుల్యం చేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఐపీఎస్ అధికారి మృతి పట్ల సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ చేసి తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద సిద్ధాంతంతో ముందుకు సాగాలని చూస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాగరాజ్ వెంకటేష్, నవీన్, శ్రీనివాస్, వెంకన్న ,మైసయ్య, తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం: మంత్రి సీతక్క**





**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 11 :** నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం. ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది.ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీచే మెగా దోమతెరల పంపిణీ





**తొలిఅక్షరం/ములుగు అక్టోబర్ 11 :** తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ దక్షిణ విభాగం వారు లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకానందపురం లయన్స్ క్లబ్ ములుగు సంయుక్త ఆధ్వర్యంలో మెగా దోమతెరల పంపిణీ కార్యక్రమం చేపట్టి ములుగు జిల్లా సర్వాపురం, అంకన్న గూడెం, పెగడపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని వెయ్యి కుటుంబాలకు శనివారం రోజున దోమతెరల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎన్టీపీసీ దక్షిణ విభాగం మానవ వనరుల చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ ఎన్ పాణిగ్రాహి, విశిష్ట ఆతిథులు లయన్స్ పదాధికారులు లయన్స్ క్లబ్ ఫౌండేషన్ ఏరియా లీడర్ దీపక్ భట్టాచార్జీ, లయన్స్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర ఆర్యల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ సందర్బంగా ఎన్టీపీసీ ద్వారా తాము గతంలో కూడా ములుగు జిల్లాలో ఆదివాసులకి వెయ్యికి పైగా చలి దుప్పట్లు పంపిణీ చేశామని, ఈ సంవత్సరం 38 లక్షల విలువగల 5000 దోమతెరలు తెలంగాణ రాష్ట్రంలో పంచుతున్నామని అందులో భాగంగా ములుగు జిల్లాలో వెయ్యి దోమతెరలు ఈ రోజు పంచుతూ ఎన్టీపీసీ తమ సామాజిక భాధ్యతను నెరవేర్చుకుంటున్నది అని తెలిపారు. లయన్ దీపక్ భట్టాచార్జీ మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరలుగా ములుగు జిల్లాలో లయన్స్ ద్వారా ఎన్నో సామాజిక సేవలు స్వచ్ఛందంగా అందజేస్తున్నామని ఇందులో భాగంగా గతంలో సోలార్ లైట్లు, చలి దుప్పట్లు, కోవిడ్ సమయంలో,అగ్ని ప్రమాదాలు, వరదల సమయంలో కూడా లయన్స్ క్లబ్బులు ద్వారా పెద్ద ఎత్తున వస్తువులు ములుగు మారుమూల ప్రాంతాల్లో అందజేసామని గుర్తుచేశారు. లయన్స్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ పదమూడున్నర లక్షల పై చిలుకు మెంబర్ల సభ్యత్వం తో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచంలోని అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ అని ఇందులో మరింత మంది సభ్యులుగా చేరి సామాజిక సేవ చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎన్టీపీసీ ఏజీఎం అఖిల్ పట్నాయక్, లయన్స్ జిల్లా 320ఎఫ్ వైస్ గవర్నర్లు సుధాకర్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, వివేకానందపురం క్లబ్ ప్రెసిడెంట్ నరేష్ చంద్ర దాస్,వైద్య శాఖాధికారి డాక్టర్ అళ్ళెం అప్పయ్య, ములుగు క్లబ్ ప్రెసిడెంట్ దొంతిరెడ్డి శ్రీనివాస్, రేపూరి రమణ రెడ్డి, ప్రకాశం, రెడ్డి, ఆర్ సీ పద్మజ దేవి, జడ్ సీ, వనజ, వనజ రెడ్డి, మాధవ రెడ్డి, pvrk మీనన్, సెక్రటరీ చుంచు రమేష్, ట్రెజరర్ అడెపు రాజు, రవీందర్ రెడ్డి, కొండి సాంబశివ, పింగళి నాగరాజు, హరనాథ్, మోహన్, మెరుగు రమేష్, సుంకరి రవి, గంగిశెట్టి శ్రీనివాస్,సోమా నర్సయ్య, మోహన్, హరినాథ్, జగ్గూ నాయక్, ఆలోక్ కుమార్ ఝా, మధుమిత భట్టాచార్జీ, కాసుల రవి కుమార్, శోభా రాణి, ములుగు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# వాడపల్లి పోలీసులపై వస్తున్న వార్తలు అవాస్తవం

**- అసత్యమైన వార్తలు వార్తాపత్రికల్లో ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్**



**తొలి అక్షరం /నల్గొండ జిల్లా బ్యూరో/అక్టోబర్ 11:** వాడపల్లి పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం.దామచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్ధు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేశారని వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీ ని ఆదేశించినది అని వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఎస్పీ మాట్లాడుతూ వాస్తవ విషయాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు వార్తాపత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వడ్ల కొనుగోలు నీటిపారుదల ప్రాజెక్టులు కాలువల అభివృద్ధి పనులపై రివ్యూ

**- నిర్వహించిన ఇరిగేషన్ సివిల్ సప్లైశాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో వడ్ల కొనుగోలుపై మరియు నీటిపారుదల ప్రాజెక్టులు,కాలువల అభివృద్ధి పనులపై ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్,జిల్లా కలెక్టర్ హనుమంత రావు,సివిల్ సప్లై కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇరిగేషన్,సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు త్వరితగతిన జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై అధికారులకు తెలియజేసారు.సాగునీరు కాలువలకు సంబంధించి ల్యాండ్ అక్వసేషన్ చేసి కాలువల పనులను పూర్థి చేసి రైతులకు సాగునీరు అందించాలని తెలియజేసారు.

# ఏసీబీకి చిక్కిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



**తొలి అక్షరం/గంగాధర అక్టోబర్ 10:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం లోని మధురా నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఒక వ్యక్తి దగ్గర మధురానగర్ గ్రామ పంచాయతీ సంబంధిత ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం డబ్బులు రూ.10,000 డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలియజేయగా, వారు ముందస్తు ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేసి కార్యదర్శిని లంచం స్వీకరిస్తున్న సమయ ంలో పట్టుకు న్నారు. అధికారిని అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యాలయం, శోధనలు నిర్వహిస్తున్నారు. లంచం తీసుకున్న మొత్తం, సంబంధిత పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రౌడీ జనార్ధన్‌గా వస్తున్న విజయ్ దేవరకొండ

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ దేవరకొండ.. ఈ హీరో మరో చిత్రం 'రౌడీ జనార్దన్' ప్రారంభమైంది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేశ్ నటిస్తున్నారు. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత అల్లు అరవింద్ కల్ఆప్ కొట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. ఈ కార్యక్రమానికి నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ హాజరయ్యారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడే రవికిరణ్ కోలా. తొలి మూవీకి భిన్నంగా ఈసారి విజయ్‌తో యాక్షన్‌కు ప్రాధాన్యం ఉన్న కథను తెరకెక్కించనున్నారు. ఈనెల 16 నుంచి ముంబయిలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మొదటిసారి విజయ్ సరసన కీర్తి సురేశ్ కనిపించనుండడంతో దీనిపై ఆసక్తి ఏర్పడింది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## బిగ్‌బి అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్



బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.



# ఓ భారీ సినిమా కోసం కష్టపడుతున్నా

## అల్లుతో సినిమాపై అట్లీ కామెంట్స్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి అట్లీ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు. తాజాగా బెంగళూర్‌లో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు అట్లీ అతిథిగా హాజరయ్యారు. ఇందులో ఈ మూవీ గురించి మాట్లాడారు. 'ఏదైనా ఒక్క ఆలోచనతోనే ప్రారంభమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి మేం ప్రయత్నిస్తున్నాం. ఆడియన్స్ ఆశ్చర్యపోయేలా కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం. దేవుడు మా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ తోడున్నాడు. ఆయన దయ వల్ల అంతా మేం అనుకున్నట్లే జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంత భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించడం రిస్క్‌గా అనుకోవడం లేదు. నేను దీన్ని ఎంజాయ్ చేస్తున్నా మరి కొన్ని నెలల్లో మీరు దీన్ని ఆస్వాదిస్తారని అట్లీ తెలిపారు. ఇక తాజాగా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'పై అట్లీ ప్రశంసలు కురిపించారు. అదో అద్భుతమన్నారు. 'కాంతార 1'ను నేను మొదటి రోజు చూశాను. విదేశాల్లో ఉండడంతో థియేటర్‌కు వెళ్లడం కోసం దాదాపు రెండున్నర గంటలు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాను. సినిమా చూడగానే రిషబ్‌కు ఫోన్ చేసి అభినందించా. నేను చాలా గౌరవించే వ్యక్తుల్లో రిషబ్ ఒకరు. నాకు మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమాను రూపొందించడం ఎంత కష్టమో ఒక దర్శకుడిగా నాకు తెలుసు. రిషబ్ ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఈ సినిమాతో మరో జాతీయ అవార్డు గెలుచుకోవాలని ఆశిస్తున్నానని అట్లీ తెలిపారు.

# ఘనంగా నార్నే నితిన్ వివాహం..

## బావమరిది పెళ్లిలో తారక్ ఫ్యామిలీ సందడి



యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది, టాలీవుడ్ యువ నటుడు నార్నే నితిన్ ఒక ఇంటివాడయ్యారు. శివానీ అనే యువతితో ఆయన వివాహం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ శివారులోని శంకర్‌పల్లిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పెళ్లిలో జూనియర్ ఎన్టీఆర్ తన సతీమణి లక్ష్మీ ప్రణతి, కుమారులు అభయ్ రామ్, భార్గవ్ రామ్‌లతో కలిసి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వధువు శివానీ నెల్లూరు జిల్లాకు చెందిన వెంకట కృష్ణ ప్రసాద్, స్వరూప దంపతుల కుమార్తె. ఆమె కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. అంతేకాకుండా ఆమె టాలీవుడ్ సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేశ్‌కు బంధువుల అమ్మాయి కావడం విశేషం. దీంతో ఈ వివాహం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. గతేడాది నవంబర్ 3న నితిన్, శివానీల నిశ్చితార్థం హైదరాబాద్‌లో జరగ్గా, ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు."మ్యాడ్" సినిమాతో 2023లో హీరోగా పరిచయమైన నార్నే నితిన్, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత "ఆయ్", "మ్యాడ్ స్క్వేర్" వంటి చిత్రాలతో వరుస విజయాలు అందుకుని ఇండస్ట్రీలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటీవలే "శ్రీశ్రీశ్రీ రాజావారు" సినిమాతో ప్రేక్షకులను పలకరించారు.



# లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం.కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

# ఘనంగా ఎంఆర్సిబి 13వ వార్షికోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్11:** హైదరాబాద్ చందానగర్ లోని ఎంఆర్సిబి 13వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్సీబీ చైర్మన్ డా.తక్కలపల్లి సత్యనారాయణ రావు, డైరెక్టర్ మట్టపల్లి మోహన్ రావు, ఎమ్మార్సీబి సిబ్బందితో కలిసి ఎం ఆర్ సి బి ఫౌండర్ మట్టపల్లి వాసుదేవారావు కేక్ కట్ చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కస్టమర్లు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు యాజమాన్యానికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తక్కలపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ... చందానగర్లో ఎమ్మార్సీబీని నెలకొల్పి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కస్టమర్లకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తన 25 సంవత్సరాల ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు.మాది వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామమని, హైదరాబాద్ కు రాకముందు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వాడినని తెలిపారు. అప్పుడు వ్యవసాయం కలిసి రాకపోవడంతో 25 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు రావడం జరిగిందని తెలిపారు. మొదటగా నల్లకుంటలో ఎమ్మార్సీబి లో 12 సంవత్సరాలు మేనేజ్ మెంట్ చేసిన తరువాత చందానగర్లో ఎమ్మార్సీబీని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇక్కడ ఎంఆర్సిబి ప్రారంభించి 12 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. 25 సంవత్సరాల ప్రయాణంలో ఎమ్మార్సీబీలో పనిచేసిన వారికి శిక్షణ ఇస్తూ సుమారు 25 షాపులు పెట్టించి వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు. 'మన నగరం' అవార్డుతో పాటు డాక్టరేట్ పొందడం సంతోషకరమన్నారు. 40 సంవత్సరాల క్రితమే ఉత్తమ రైతుగా అవార్డు తీసుకున్నానని, ఇప్పటికి రసాయన ఎరువులు వాడకుండా మా స్వగ్రామం ఇల్లంద లో వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు. కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఎప్పుడు ముందు వరుసలో ఉంటానని తెలిపారు. ఎం ఆర్ సి బి లో ఎలాంటి అనుభవం లేని తనకు అన్ని తానై వాసుదేవరావు, కస్టమర్లు అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వీరితోపాటు మట్టపెల్లి మోహన్ రావు, ఎంఆర్సివి సిబ్బంది, తదితరులు ఉన్నారు.